

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
పోలవరం(రంపచోడవరం)జిల్లా

ఆదివారం,1 మార్చి 2026
8 పేజీలు


# వేట్లపాలెం బాధితులకు 'చంద్రన్న' భరోసా







**స్వయంగా పరామర్శించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు!**
- కన్నీటి పర్యంతమైన బాధితుల కుటుంబాలు..
- అండగా ఉంటామని ముఖ్యమంత్రి హామీ!
- సామర్లకోట సీహెచ్‌సీలో మృతుల బంధువులకు ఊరట..
- ప్రభుత్వమే పూర్తి బాధ్యత తీసుకుంటుందని స్పష్టీకరణ !



**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

సామర్లకోట మండలం వేటపాలెం బాణాసంచా కేంద్రం పేలుడు ఘటనలో సర్వస్వం కోల్పోయిన కుటుంబాలకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా రంగంలోకి దిగారు. శనివారం జరిగిన ఈఘోర ప్రమాదవార్త తెలిసిన వెంటనే స్పందించిన ఆయన,హుటాహుటిన సామర్లకోట చేరుకున్నారు. స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఉన్న మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిలో మనోధైర్యాన్ని నింపారు.

**కంటతడి పెట్టిన ముఖ్యమంత్రి..మానవీయ స్పందన!**

ప్రమాదంలో తమ వారిని కోల్పోయి విలపిస్తున్న బాధితుల కన్నీటిగాథలు విన్న ముఖ్యమంత్రి భావోద్వేగానికి లోనయ్యారు. ఒక్కో కుటుంబం వద్దకు వెళ్లి,వారిని అక్కున చేర్చుకుని ఓదార్చారు. ఈ కష్టకాలంలో ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు."మీ కుటుంబాల్లో వెలుగులు నింపాల్సిన చేతులు ఇలా అగ్నిపాలవ్వడం అత్యంత బాధాకరం..మీబిడ్డగా, ముఖ్యమంత్రిగా నేను మీకు తోడుంటాను" అని ఆయన హామీ ఇచ్చారు.

- తరువాయి 2లో..

## శ్రీ సూర్య ఫైర్ వర్క్స్‌లో విస్ఫోటనం

### రంగంలోకి కలెక్టర్,ఎస్పీ

- అడుగడుగునా సహాయక చర్యల పర్యవేక్షణ
- ఘటనా స్థలికి చేరుకున్న కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ బిందు మాధవ్..
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యంపై ప్రత్యేక దృష్టి
- అప్రమత్తమైన జిల్లా యంత్రాంగం..
- బాధితులను ఆదుకోవడంలో వేగవంతమైన కదలిక!

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

సామర్లకోట మండలం వేటపాలెం వద్ద ఉన్న 'శ్రీ సూర్య ఫైర్ వర్క్స్' బాణాసంచా తయారీ కేంద్రంలో శనివారం మధ్యాహ్నం జరిగిన భారీపేలుడు ఘటనతో జిల్లాయంత్రాంగం తక్షణమే అప్రమత్తమైంది. ప్రమాద వార్త తెలియగానే జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఘటనా స్థలానికి హుటాహుటినచేరుకున్నారు.ఒక అధికారిగా బాధ్యతను నెరవేరుస్తూ, కలెక్టర్ షాణ్మోహన్ స్వయంగా క్షేత్రస్థాయిలో ఉండి సహాయక చర్యలను సమన్వయం చేశారు.

**క్షేత్రస్థాయిలో కలెక్టర్ పర్యవేక్షణ..** ప్రమాద స్థలంలో పరిస్థితులు విషమంగా ఉన్నప్పటికీ, కలెక్టర్





షణ్మోహన్ అక్కడే ఉండి అగ్నిమాపక మరియు రెవెన్యూ సిబ్బందినినడిపించారు.మంటల్లో చిక్కు



కున్న కార్మికులను త్వరగా బయటకు తీయడం, వారికి ప్రాథమిక చికిత్సఅందేలా చూడటంలో ఆయన చొరవ చూపారు. కలెక్టర్‌రాకతో సహాయక చర్యలు వేగం పుంజుకున్నాయి. రెవెన్యూ, పోలీస్, వైద్య మరియుఅగ్నిమాపకశాఖలఅధికారులు సమన్వయంతో పనిచేసేలాఆయన దిశానిర్దేశం చేశారు.

**వైద్య సేవలకు ప్రాధాన్యత..**క్షతగాత్రులను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే ప్రక్రియను కలెక్టర్ షాణ్మోహన్ స్వయంగా పర్యవేక్షించారు. ఆసుపత్రి వైద్యులతో మాట్లాడుతూ, అత్యవసర చికిత్సలో ఎలాంటి జాప్యంజరగకుండాచూడాలని, బాధితులకు అవసరమైన అన్ని మందులు

- తరువాయి 2లో..

## బాధిత కుటుంబాలకు, ముఖ్యమంత్రి, హోమ్ మంత్రుల పరామర్శ

- బాణాసంచా తయారీ కేంద్రంలో మృతులు వీరే 21 మంది
- మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటన

- మిగతా 2 లో..







# వేటపాలెం భారీ విలయం బాధితులకు 'చంద్రన్న' భరోసా..




- మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా!
- నలుగురు అధికారులపై వేటు..
- ఆస్తుల జప్తుకు ఆదేశం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంచలన నిర్ణయాలు!
- కాకినాడ జిజిహెచ్‌లో క్షతగాత్రులకు పరామర్శ..
- పిల్లల చదువు, ఇళ్ల నిర్మాణానికి సీఎం హామీ

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** సామర్లకోట మండలం వేటపాలెంలో సంభవించిన బాణాసంచా విస్ఫోటనంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించారు. శనివారం సాయంత్రం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న ఆయన, మృతుల కుటుంబాలను పరామర్శించి, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సహాయాన్ని స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా బాధితుల ఆవేదన చూసి చలించిన ముఖ్యమంత్రి, వారిలో ధైర్యం నింపడమే కాకుండా.. వ్యవస్థలోని లోపాలపై ఉక్కుపాదం మోపుతూ సంచలన నిర్ణయాలు ప్రకటించారు.

**అధికారుల నిర్లక్ష్యంపై సీఎం సీరియస్.. నలుగురు సస్పెండ్!**

ప్రజల ప్రాణాలతో ఆడుకునేవారిని వదిలే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. స్థానిక అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ఘోరం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. తక్షణమే ఆర్డీఓ, డీఎస్పీ, జిల్లా లేబర్ ఆఫీసర్ మరియు ఫైర్ ఆఫీసర్‌లను సస్పెండ్ చేస్తున్నట్లు సంచలనంగా ప్రకటించారు. "అనుమతులు ఇచ్చి చేతులు దులుపుకుంటే కుదరదు.. నిబంధనల అమలులో విఫలమైన ఏ అధికారిని ఉపేక్షించను" అని హెచ్చరించారు.

బాధితులకు కొండంత అండ రూ.22 లక్షల సాయం

– ఆర్థిక భరోసా : మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. దీనికి అదనంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.2 లక్షలు కలిపి మొత్తం రూ.22 లక్షల సాయం అందనుంది.

**–విద్య,నివాసం:** తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్లలో ఉచిత విద్య అందిస్తామని, ఇళ్లు లేని బాధితులకు పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు.

**– కఠిన చర్యలు :** బాధ్యులైన యజమానులను కేవలం అరెస్ట్ చేయడమే కాకుండా, వారిఆస్తులను జప్తుచేసిఆమొత్తాన్ని బాధితులకు అప్పగిస్తామని స్పష్టం చేశారు.

**విచారణకు ఆదేశం – నిబంధనలు కఠినతరం**

ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "ఇది చాలా హృదయ విదారకమైన ఘటన. కూలీ పనులకు వెళ్లిన 20 మంది అమాయకులు బలికావడం బాధాకరం. చనిపోయిన వారిలో 12 మంది ఎస్సీలు, 9 మంది మహిళలు ఉండటం చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది. అనుమతులు తీసుకుంటున్నారు తప్ప జాగ్రత్తలు పాటించడం లేదు. రాబోయే రోజుల్లో బాణాసంచా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్‌లకు అనుసంధానిస్తాం. అనుమతుల ప్రక్రియను మరింత కఠినతరం చేస్తాం" అని వెల్లడించారు.

**మానవీయ కోణంలో పరామర్శ**

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల వద్దకు వెళ్లి, వారిని అక్కున చేర్చుకుని ఓదార్చిన ముఖ్యమంత్రి తీరు అక్కడి వారిని కదిలించింది. తీవ్రంగా గాయపడిన 9 మందికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో మంత్రులు వంగలపూడి అనిత, కందుల దుర్గేష్, ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తదితరులు పాల్గొన్నారు.

# మాధురి స్కూల్ నందు ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు..

**శంఖవరం. మేజర్ న్యూస్ :** కత్తిపూడి గ్రామంలోని హమాధురి విద్యాలయంలో నేషనల్ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థుల్లో శాస్త్రీయ చైతన్యం పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాధురి విద్యాలయ సంస్థల చైర్మన్ కడారి తమ్మయ్య నాయుడు, డైరెక్టర్ కడారి సీతాదేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు విద్యార్థులు రూపొందించిన శాస్త్ర ప్రదర్శనలు, పోస్టర్లు, వివిధ మోడళ్లను అతిథులు పరిశీలించి ప్రశంసించారు. చిన్నారుల సృజనాత్మకత, శాస్త్రీయ ఆలోచన విధానం మరియు వినూత్న నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదక శక్తి, నీటి సంరక్షణ, ఆరోగ్య అవగాహన, సాంకేతిక పరిజ్ఞానం వంటి విభిన్న అంశాలపై విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఈ సందర్భంగా చైర్మన్ కడారి తమ్మయ్య నాయుడు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న నేషనల్ సైన్స్ డేను నిర్వహించడం వెనుక గొప్ప చరిత్ర ఉందని వివరించారు. భారత ప్రముఖ శాస్త్రవేత్త జ.ఎ.ఘుఝిఅ 1928లో చేసిన 'రామన్ ప్రభావం' ఆవిష్కరణకు గాను 1930లో నోబెల్ బహుమతి అందుకున్నారని తెలిపారు.

# కిడ్నీ బాధితులను ఆదుకుంటాం..

**– అధైర్య పడొద్దు.. నాణ్యమైన వైద్యసేవలు అందిస్తాము**
**– ఎమ్మెల్యే శిరీషా దేవి**



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్:** కిడ్నీ సంబంధిత బాధితులు అపోహలకులోను కావొద్దని నాణ్యమైన వైద్యసేవలు అందించడమే కూటమి ప్రభుత్వం బాధ్యతగా ముందుకు సాగుతుందని రంప చోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి పేర్కొన్నారు. రాజవొమ్మంగి మండలం ఉర్లకులపాడు గ్రామంలో ఇటీవల కాలంలో కిడ్నీ తదితర వ్యాధులతో సతమతం అవుతున్న బాధితులను శనివారం ఆమె ఏఎంసీ చైర్మన్ లోతా లక్ష్మణ రావుతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు అపోహలకు తావులేకుండా ఉండాలన్నారు. ఇప్పటికే ఈ విషయంలో సంబధిత అధికారులతో రక్త , నీటి నమునాలు సేకరించినట్లు పేర్కొన్నారు. నీటి నమునాలు మంచిగానే ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా కొందరు ఇక్కడ విషయంపై సరైన అవగాహన లేకుండా ప్రజలకు భయభ్రాంతులకు లోను చేసేలా మాట్లాడటం సరికాదన్నారు. అలాగే వాస్తవంగా 2024 సం నుండి2026 సంమద్యలోకోసూరి బుల్లెమ్మ (64), కోసూరి చిన్నబ్బాయి (56), పిసత్యనారాయణ(27), కె రమణ (48), కె లక్ష్మణ స్వామి (50), కెరాంబాబులు కిడ్నీ సంబంధిత వ్యాధితో మృతి చెందినట్లు స్పష్టం చేశారు.అలానే తదితర కారణాలతో చనిపోయిన వారి కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఆయా కుటుంబాలకు పండ్లు, బియ్యం తదితర వస్తువులు అందజేశారు. అలాగే ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టిలో పెట్టాలని సూచించారు. ఇప్పటికే ఈ సంఘటనపై అసెంబ్లీ సమావేశాల్లో ఉన్నాకూడా కూటమి నాయకులతో కలిసి సంబధిత అధికారులతో ఇక్కడ వైద్య శిబిరాలు,మంచినీటి నమూనాలు చేయించినట్లు పేర్కొన్నారు. అలాగే ఇటీవలకాలంలో అనారోగ్యము తో బాధపడుతున్న పలువురు కూటమి నాయకులకు పరామర్శించారు. ఇప్పటికే ప్రత్యేక వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్వల్పమైన వ్యాధులకు కూడా సక్రమంగా మందులు వాడక పోవటతో కూడా దీర్ఘకాలిక వ్యాధులుగా మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు.

ముందుగా గుర్తించి సరైన ఆహారపు అలవాట్లు, వ్యాయామంతో పాటూ మంచి వైద్యం పొందాలని కోరారు. గ్రామాల్లో ప్రజలు వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల సౌకర్యం కోసం రక్షిత మంచి నీటి ట్యాంకు ఏర్పాటుకు హామీ ఇచ్చారు. అలాగే పలు సమస్యలు పై ఆమెకు తెలియజేయగా సంబధిత అధికారులకు చరవాణిలో మాట్లాడి పరిష్కారం చేయాలని ఆదేశించారు.

## బాధిత కుటుంబాలకు, ముఖ్యమంత్రి, హోమ్ మంత్రుల పరామర్శ

**సామర్లకోట,మేజర్‌న్యూస్:** భారీవిస్ఫోటనంలో సాయంత్రం 6గంటల సమయానికి అధికారులు అందించిన సమా చారం ప్రకారం 21మంది మృతి చెందినట్లు తెలిపారు. వారిలో గండి మంగ (43 )వేట్లపాలెం, వల్లూరి రవి (35) వేట్లపాలెం, గండేపల్లి కృపమ్మ( 45), గంపల మంగ (40), గంపల నాగరాజు(40), బిక్కిన కరుణ సుబ్బారావు, సాధనాల సత్యవేణి, గొడతా నాని (26), తుంపాలలోవ(44), చింతల రమణ(60),మందపల్లి చిన్ని (44), గొడతా మహేష్(38) వేట్లపాలెం, ధర్సిపాటి నని (35) సామర్లకోట,ఏడిద సంపత్ కుమార్(25 సామర్లకోట,నూకళ్ల దేవి(45),గొడతాశ్రీవీర వెంకట రమణ, గండేపల్లి ధనరాజు సాఖమల్ల రాఘవ(50), అడబాల శ్రీనివాసరావు(55)యజమాని, వేట్లపాలెం, మకర రాఘవమ్మ (55)లు ఉన్నారు.

**మృతులకు కేంద్రం రూ.2 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటన :**

బాణాసంచా తయారీ కేంద్రం విస్ఫోటనలో మృతి చెందిన మృతుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షలు, క్షతగాత్రులకు రూ. 50వేలు చొప్పున సహాయం అందించనున్నట్టు ప్రకటించింది. అయితే రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు మృతులకు రూ.20 లక్షలు నష్ట పరిహారం ప్రకటించారు.

## వేట్లపాలెం బాధితులకు 'చంద్రన్న' భరోసా

మొదటిపేజి తరువాయి

**ప్రభుత్వ ఆర్థిక భరోసా – విచారణకు ఆదేశం!**

ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున భారీ ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రకటించారు. కేవలం ఆర్థిక సాయమే కాకుండా, బాధితుల కుటుంబాల్లోని పిల్లల చదువు, భవిష్యత్తు బాధ్యతలను కూడా ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**ముఖ్యమంత్రితో పాటు పాల్గొన్న ప్రముఖులు:**

ముఖ్యమంత్రి పర్యటనలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, హోం మంత్రి వంగలపూడి అనిత, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, వరుపుల సత్యప్రభ, కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షులు మరియు డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు,అలాగే జిల్లా కలెక్టర్ మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**యంత్రాంగానికి దిశానిర్దేశం:**

క్షతగాత్రులకు అందుతున్న వైద్యంపై ముఖ్యమంత్రి ఆరాతీశారు. బాధితులందరికీ అత్యుత్తమ వైద్యం అందించాలని, అవసరమైతే మెరుగైన చికిత్స కోసం ఇతర ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి స్వయంగా రావడం, బాధితులకు భరోసా ఇవ్వడంతో వేట్లపాలెం పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ తీరుపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ సూర్య ఫైర్ వర్క్సులో విస్ఫోటనం

మొదటిపేజి తరువాయి

మరియు వైద్య సదుపాయాలుఅందుబాటులోఉంచాలని ఆదేశించారు. కలెక్టర్ అప్రమత్తతతో కాకినాడ జిజిహెచ్ వద్ద వైద్య బృందాలు సిద్ధంగా ఉండి, బాధితులకు తక్షణ చికిత్స అందించడం ప్రారంభించాయి.

**శాంతిభద్రతలు మరియు దర్యాప్తుపై ఎస్పీ దృష్టి**

జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ సంఘటనా స్థలంలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. బాణాసంచా కేంద్రంలో పేలుడుకు గల కారణాలపై ప్రాథమిక విచారణచేపట్టాలనిపోలీసు అధికారులను ఆదేశించారు. బాధితుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూనే, ప్రమాద తీవ్రతను తగ్గించేందుకు, క్షతగాత్రులను తరలింపులో, వైద్యసేవల ఏర్పాటులో పోలీస్ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించారు.

**సమష్టి కృషితో సహాయక చర్యలు**

జిల్లా కలెక్టర్ నేతృత్వంలో మొత్తం యంత్రాంగం ఏకతాటిపైకి వచ్చి పనిచేయడంతో సహాయక చర్యలు సజావుగా సాగుతున్నాయి. ఒక విపత్తు సమయంలో అధికారులు క్షేత్రస్థాయికి చేరుకుని బాధితులకు అండగా నిలవడం పట్ల స్థానికులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదంపై పూర్తి స్థాయి నివేదిక సిద్ధం చేయాలని, నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ షాన్మోహన్ ఆదేశించారు.

# ప్రతి విద్యార్థి సైన్స్‌పై ఆసక్తి కలిగి ఉండాలి

- ప్రిన్సిపల్ సునీత




**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.డి.సునీత మరియు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత సివి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైన్స్ అంటే కేవలం పాఠ్యపుస్తకాలలో ఉన్న పాఠాలు మాత్రమే కాదని మన రోజువారీ జీవితంలో ప్రతి క్షణం విజ్ఞానం మనతో ఉంటుందని. ఉదయం లేవగానే ఉపయోగించే విద్యుత్, త్రాగునీరు, మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు ఇవన్నీ విజ్ఞాన శాస్త్ర ఫలితాలేనన్నారు. ఒక చిన్న సందేహం పెద్ద ఆవిష్కరణకు దారి తీస్తుందని. మీరు కూడా పరిశోధనా దృక్పథంతో ఆలోచించి ప్రయోగాలు చేయాలని . విఫలమైతే భయపడ కుండా ప్రతి విఫలం ఒక కొత్త పాఠాన్ని నేర్పుతుందన్నారు. మన దేశం విజ్ఞాన రంగంలో గొప్ప పురోగతి సాధించిందని, అంతరిక్ష పరిశోధనలు, వైద్య రంగం, సాంకేతిక విజ్ఞానం వంటి అనేక రంగాల్లో భారత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఈ పురోగతిని మరింత ముందుకు తీసుకెళ్లేది మీలాంటి యువతరమేనన్నారు.ఈ సందర్భంగా మనం మూడు ముఖ్యమైన విషయాలను గుర్తుచేశారు విజ్ఞానం మనకు నిజానిజాలు తెలుసుకునే శక్తిని ఇస్తుందని,విజ్ఞానం సమాజ అభివృద్ధికి పునాదని, విజ్ఞానం మన దేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దుతుందని తెలియజేశారు.

కార్య క్రమానికి ముఖ్య అతిదిగా విశ్రాంతి శాస్త్రవేత్త ఇస్రో ఎలా శివప్రసాద్ పాల్గొని భారతదేశం అంతరిక్ష రంగంలో విశేషమైన ప్రగతి సాధించిందని, ముఖ్యంగా ఇస్రో ద్వారా అనేక ఉపగ్రహాలను విజయవంతంగా ప్రయోగించిందని చంద్రయాన్-1 2008 చంద్ర యాన్--3 2023,మార్స్ ఆర్బిటర్ మిషన్ 2013, ఆదిత్య--ఎల్1 2023 వంటి అంతరిక్ష ప్రయోగాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విజ్ఞానాన్ని ప్రేమించండని పుస్తకాలకే పరిమితం కాకుండా పరిశీలించండన్నారు. ప్రయోగించండి, ఆవిష్కరించండి మీలో ఉన్న సృజనాత్మకతను వెలికితీయండి భవిష్యత్తు భారత దేశాన్ని నిర్మించేది మీరు అనే విషయాన్ని ఎప్పటికీ మర్చిపోవద్దని విద్యార్థులకు కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె. వేంకటేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ, అధ్యాపకులు వి.రామారావు , కె సురేష్, ఎస్‌కే మదీనా డా. శివప్రసాద్. వీరభద్ర రావు, శ్రీ లక్ష్మి డా. కె బంగార్రాజు,మేరి రొసిలిన పుష్పా, సతీష్,రాజేష్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారులు అభివృద్ధిపై దృష్టి పెట్టాలి - వైస్‌చైర్మన్

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** అధికారులు అభివృద్ధిపై దృష్టిపెట్టాలని మున్సిపల్ వైస్‌చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ సూచించారు. శనివారం పెద్దాపురం పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా వైస్‌చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు త్రాగునీరు, వీధిలైట్లు, పారిశుద్యంపై దృష్టిపెట్టాలని, తెలిపారు. అనంతరం కౌన్సిల్ అజెండాలోని పలు అంశాలు, అభివృద్ధిపై చర్చించడం జరిగింది. దీనితో పాటు పలువురు కౌన్సిలర్లు ఆయా వార్డులలో సమస్యలపై సమావేశంలో లేవనెత్తారు. ఈ కార్యక్రమంలో రెండవ వైస్‌చైర్‌పర్సన్ కనకాల మహలక్ష్మీ, పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ యు.జ్యోతిరాణి, స్వర్ణ వార్డు మేనేజర్ ప్రసాద్, మున్సిపల్ డిఇ కె.రాజారావు, ఆర్వో అచ్యుతరాజు, మున్సిపల్ టిపిఓ చింతా ఫణికుమార్, ఏఇలు పి.వి.సుధాకర్, ఉమామహేశ్వరి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆదినారాయణ, ఆర్ఐ గంగాధర్, కౌన్సిలర్ గుమస్తా అత్తిలి వీర్రాజు, సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.



# చింతూరు ITDA ముందు దుగుట్ట గ్రామస్తులు నిరసన

- ITDA ప్రాజెక్టు అధికారికి సమస్యను వివరిస్తున్న యూత్ లీడర్ కరక రాజ్ కుమార్



**కూనవరం, మేజర్ న్యూస్ :** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలంలోని దూగుట్ట గ్రామంలో పిహెచ్‌సి సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ముందుగా దూగుట్ట గ్రామంలో స్థలాన్ని నిర్ణయించి మార్చారని మాదూగుట్ట గ్రామంలోనే పిహెచ్‌సి సెంటర్‌ను ఏర్పాటు చేయాలని శనివారం చింతూరు ఐటీడీఏ ఎదుట ధర్నా నిర్వహించిన దూగుట్ట కూళ్ళపాడు గ్రామస్తులు యూత్ లీడర్ కరక రాజ్ కుమార్ సమస్యను వివరిస్తూ గిరిజన గ్రామ ప్రజలు వైద్యం కోసం వెళ్ళాలి అంటే 15 కిలోమీటర్లు వెలవలసి వస్తుంది మా చుట్టూ పక్కల గ్రామాలకు ముఖ్యంగా వరదల సమయంలో గర్భిణీ స్త్రీలకు చాలా ఇబ్బందిగా వుంది అన్ని దుగుట్ట లో మంజూరు అయినా PHCని వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేసి గిరిజన గ్రామాలకు ప్రభుత్వం వైద్యం అందుబాటులో తేవాలి అన్ని ఐటిడిఏ పిఓకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కూనవరం మండల వైస్సార్సీపీ ప్రెసిడెంట్ అల్లూరి కోటయ్య,సొందె ప్రభాకర్, కణితి గంగరాజు, సొందె సత్యనారాయణ, మడకం రమేష్, కణితి బాలరాజు,చంద్రమ్మ, నర్సమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

## శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

– వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భ ంగా కార్యనిర్వాహాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,85,180/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.64,293/-లు, కేశఖండన ద్వారా రూ.5000/-, తులా భారం ద్వారా రూ.400/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.21,480/- మొత్తం రూ.2,76,353/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. వేద పండితుల ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఛైర్మన్ మొయిళ్ళ సంధ్య కృష్ణమూర్తి, ధర్మకర్తలు, వేదపండితులు పెద్దింటి నారాయణా చార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, గ్రామస్తులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బహిరంగంగా మద్యం సేవిస్తున్న నలుగురిపై కేసు నమోదు

- ఎస్సై శివకుమార్



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి స్టేషన్ పరిధిలో బహిరం గంగా మద్యం చేస్తున్న నలుగురిపై కేసు నమోదు చేసినట్లు శివకుమార్ తెలిపారు. శుక్రవారం రాత్రి కింద్ర జంక్షన్ నుండి లబ్బర్తి వెళ్ళే ఆర్ అండ్ బీ రోడ్ పక్కన మద్యం సేవిస్తున్న నలుగురిని పట్టుకొని వారిపై రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

అలానే సూరంపాలెం గ్రామంలో వాహన తనిఖీలు చేపట్టి వాహన పత్రాలు సక్రమంగా లేని ఏడు వాహానాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. అలానే గంజాయి వల్ల కలిగే అనర్థాలు, సారా తయారు చేయడం అమ్మడం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదని అలానే గ్రామంలో అందరూ కలిసిమెలిసి పోవాలని తగాదాలు పెట్టుకోరాదని తెలియజేశారు.

## చంద్రగ్రహణం సందర్భంగా ఆలయం మూసివేత

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తొలితిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీ శృంగార వల్లభ స్వామి దేవస్థానం నందు స్వామి వారి దర్శనం మార్చ్ 3వ తేది చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం స్వామివారి దర్శనములు మరియు నిత్య కైంకర్యాలు నిర్వహించి, అనంతరం ఉదయం 10 గంటలకు ఆలయం మూసివేయబడునని తిరిగి బుధవారం 4వ తేది ఉదయం సంప్రోక్షణ మరియు నిత్య కైంకర్యాలు అనంతరం 10 గంటల నుండి భక్తులకు స్వామి వారి దర్శనం కల్పించబడునని, కావున భక్తులు గమనించవలసినదిగా దేవస్థానం కార్యనిర్వాహాధికారి వడ్డి శ్రీనివాసరావు మరియు దేవస్థానం ఛైర్మన్ మొయిళ్ళ సంధ్య కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

సూర్య
www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ,
ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు,
మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# పేదల సేవలో కూటమి ప్రభుత్వం

**– ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శిరీషాదేవి**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత ఫించన్లు పంపిణీలో ఎలాంటి అవకతవకలు తావులేకుండా పటిష్టంగా అమలు చేస్తున్నామని రంప చోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి మండలంలోని ఉర్లకులపాడు, కోసూరివీధి, రేగడిపాలెం గ్రామాల్లో శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో ఆమెకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ నెలా అందించే ఫించన్లు పంపిణీ చేసే క్రమంలో సెలవు రోజు వస్తే ముందు రోజే ఫించన్లు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నా ఫించన్లు మాత్రం జాప్యం చేయటం లేదని ఇది కేవలం కూటమి సర్కార్ కే చెల్లుతుందని స్పష్టం చేశారు. అలాగే నియోజక వర్గ సమస్యలపై అసెంబ్లీలో చర్చించినట్లు తెలిపారు. భవిష్యత్తులో మన జిల్లా ఆదర్శవంతమైన జిల్లాగా మార్చటానికి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు భరోసా ఇచ్చారన్నారు. నూతన ఫించన్లు ప్రభుత్వం త్వరలో విడుదల చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఫించన్లు అందించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ప్రతీ ఇంటికీ వెళ్లి పింఛను దారులతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ మీకు నేనున్నాను అంటూ భరోసా ఇచ్చారు. అలాగే పలు వినతులు ఆమెకు తెలియ జేయగా వెంటనే స్పందించిన ఆమె సంబధిత అధికారులకు చరవాణిలో మాట్లాడి పరిష్కారం చూపించాలని సూచించారు.

# ఘనంగా ప్రపంచ టైలర్స్ డే



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట పట్టణంలోని శ్రీ షిరిడి సాయి ప్రైమరీ టైలర్స్ కో ఆపరేషన్ సొసైటీ అసోసియేషన్ టైలర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మంచినీరు చెరువు గట్టు పక్కన సంఘ భవనం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రెసిడెంట్ కె.రమణ, వైస్ ప్రెసిడెంట్ టీ 4 శ్రీను హాజరై మొదట కుట్టు మిషన్ సృష్టికర్త విలియమ్స్ హోవే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం టైలర్స్ జెండా ఆవిష్కరించి జెండా వందనం చేశారు. జగ్గంపేట పట్టణంలో విలియమ్స్ హోవే చిత్రపటంతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు పెరిగి పోతున్న రేడిమేడ్ రంగం ప్రభావంతో, దీనిపై ఆధారపడి జీవించే అనేక కుటుంబాల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సహకారంతో టైలర్ అసోసియేషన్ భవనానికి స్థలం, నిధులు సమకూర్చగా భవనం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఇల్లు లేని టైలర్స్ అందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కోరుకుంటున్నామని తెలియజేశారు. టైలర్స్‌ను అన్ని విధాల ఆదుకోవాలని కూటమి ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు వై.నాగబాబు, సెక్రెటరీ కే.నాగేశ్వర రావు (చిన్ని) ట్రెజరర్ ఏ ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ ఎన్.వాసు, శ్రీ షిరిడి సాయి ప్రైమరీ టైలర్స్ కో ఆపరేషన్ సొసైటీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లు పంపిణీ చేసిన జ్యోతుల



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** ఒకటో తేదీ ఆదివారం వస్తే ఒకరోజు ముందే పింఛన్లు అందిస్తూ అవ్వాతాతలు, దివ్యాంగుల కళ్ళల్లో ఆనందాన్ని కూటమి ప్రభుత్వం చూస్తుంది అని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. జగ్గంపేట మండలం అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శనివారం జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి ఎన్టీఆర్ సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగుతోందన్నారు. వృద్ధులు, వితంతువులకు ప్రతి నెల రూ. 4 వేలు దివ్యాంగులకు రూ. 6 వేలు నుండి రూ. 10, వేలు వరకు, మంచానికి పరిమితమైన వారికి రూ. 15, వేలు చొప్పున పింఛన్‌లు అందజేస్తూ ప్రభుత్వం వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నదని తెలిపారు. ప్రతి నెల 1వ తేదీన పింఛన్‌ల పంపిణీ జరుగుతుందని, ఒకవేళ 1వ తేదీ ఆదివారం వస్తే ముందురోజే పంపిణీ చేసి అవ్వ, తాతల ముఖాల్లో ఆనందం నింపుతున్నామని పేర్కొన్నారు. లబ్ధిదారుల గృహాల వద్దకే పింఛన్‌లు అందజేయడం ద్వారా ప్రభుత్వం పారదర్శకతతో పాటు సౌకర్యాన్ని కల్పిస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జ్యోతుల నాగబాబు, జ్యోతుల సత్యమూర్తి, పంతం సత్యనారాయణ, సెక్రెటరీ శివ, పంతం తమ్మి రాజుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఉద్యమి సభ్యత్వ కార్యక్రమంను విజయవంతం చేయాలి -పిప్పర రవి



పెరవలి, మేజర్ న్యూస్: డిప్యూటీ సీఎం, జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చిన జనసేన ఉద్యమి సభ్యత్వ కార్యక్రమంను పెరవలి మండలంలో విజయవంతం చేయాలని జనసేన పార్టీ మండల అధ్యక్షులు పిప్పర రవి మండల జనసేన నాయకులను కోరారు. ఫిబ్రవరి 28వ తేదీ శనివారం పెరవలి దీపిక కన్వెన్షన్ హాల్ నందు గ్రామ అధ్యక్షులకు, మండల నాయకులకు, సభ్యత్వ సాధకులకు సమావేశం నిర్వహించారు. నాయకులను ఉద్దేశిస్తూ పిప్పర రవి మాట్లాడుతూ మంత్రి కందుల దుర్గేష్ నాయకత్వంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మండలంలో జరుగుతున్నా యని, మన పనితీరు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కాబట్టి ఓటర్లుగా వున్న ప్రజలను నాయకులు కలిసి పార్టీలోకి ఆహ్వానించి సభ్యత్వం చేయాల్సినదిగా కోరారు. పెరవలి మండల ంలో జనసేన సంస్థగతంగా బలంగా ఉందని, ఆ మేరకు కనీసం 15000 సభ్యత్వాలను పెరవలి మండలంలో చేసే విధంగా అందరం సమిష్టిగా పనిచేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తులా చినబాబు, సంగీత నాగు, కోటిపల్లి మురళి, రేలంగి రాజేష్, పూడి శంకర్, కోలా సీతయ్య, దేవా పవన్, వివిధ గ్రామాల అధ్యక్షులు, సొసైటీఅధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**పెరవలి, మేజర్ న్యూస్ :** కంటిచూపు సంరక్షణలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని పారిశ్రామికవేత్త, ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వంక రాజకుమారి సూచించారు. ఫిబ్రవరి 28వ తేదీ శనివారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఖండవల్లి రవళి స్పిన్నర్స్ పరిశ్రమ ప్రాంగణంలో కార్మికులు మరియు గ్రామ ప్రజల కోసం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 311 మంది మహిళలకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. పరీక్షలలో కేటరాక్ట్ (ముత్యంబిందు) లక్షణాలు గుర్తించిన వారికి పాలకొల్లు రాధా రమన్ లయన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, సిబ్బంది చురుకుగా పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. గ్రామ ప్రజలు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు.

## శ్రీ మరిడమ్మ అమవారి ఆలయం చంద్రగ్రహాణం సందర్భంగా మూసివేత



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు దర్శనం మార్చ్ 3వ తేది చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం ఉదయం 7.45 ని.లకు శ్రీ మరిడమ్మ అమ్మవారి జన్మనక్షత్రం మఖ సందర్భంగా పంచామృతాభిషేకం యదావిధిగా నిర్వహించబడునని, అలాగే అదే రోజు 9.30 ని.ల నుండి అమ్మవారి దర్శనం నిలిపివేసి, మరుసటి రోజు ఉదయం బుధవారం 6.30 ని.ల నుండి అమ్మవారి దర్శనం యదావిధిగా జరుగునని, కావున భక్తులు గమనించవలసినదిగా అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ తెలిపారు.

# ఎమ్మెల్యే జీతంతో బస్సు షెల్టర్ టాయిలెట్స్

**– నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే శిరీష భాస్కర్**

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన రాజవొమ్మంగి బస్ స్టేషన్ వద్ద నిర్మిస్తున్న బస్సు షెల్టర్, టాయిలెట్స్ నుస్థానిక ఎమ్మెల్యే మిరియాలశిరీష భాస్కర్ శనివారం నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యత లోపాలు లేకుండా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష భాస్కర్ మాట్లాడుతూ మండలంలో ఏళ్ల తరబడి ఉన్న ప్రధాన సమస్య బస్సు షెల్టర్ అలానే ముఖ్యంగా ప్రయాణికులకు టాయిలెట్స్ ఇబ్బందులు ఉన్నాయని తను కూడా ఈ ప్రాంత వాసినే కాబట్టి మహిళలు ఇబ్బందులు స్వయంగా చూశానని చలించిపోయి తన జీతంతో బస్సు షెల్టర్, టాయిలెట్స్‌ను నిర్మించడం జరుగుతుందని వీటిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె కోరారు. అలానే మండలంలోని కింద్ర జంక్షన్ వద్ద సుమారు నాలుగు గ్రామాల ప్రజలు బస్సు షెల్టర్ లేక ఇబ్బందులు పడుతున్నారని తమ మామగారైన మఠం జ్యోషి పేరున బస్ షెల్టర్ నిర్మించడం జరుగుతుందన్నారు. అలానే ఆటో స్టాండ్ కావాలని ఆటో డ్రైవర్లు ఎమ్మెల్యేను కలిశారు. మంచి పనులు చేయడానికి కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని ప్రజలు గమనించాలని ప్రతిపక్షం నాయకులు చెప్పే బూటకపు మాటలు నమ్మవద్దని ప్రజల ఆశీర్వాదం



కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యేగా తనకు ఎల్లవేళలా ఉండాలని ఎమ్మెల్యే శిరీష భాస్కర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ లోత లక్ష్మణ రావు, ఏపీఐఐసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక ఎస్సై శివకుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

# ఏలేశ్వరం సామాజిక ఆరోగ్య కేంద్రానికి టేబుల్స్ బహుకరణ



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం సామాజిక ఆరోగ్య కేంద్రానికి సిహెచ్‌సి చైర్మన్ వాగు రాజేష్ ఆధ్వర్యంలో పట్టణ టిడిపి నాయకులు బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, సమక్షంలో రెండు టేబుల్స్‌ను గ్రామానికి చెందిన మోటమర్రి వీరబాబు, ఆదిలక్ష్మి చేతుల మీదుగా ఆసుపత్రి సిబ్బందికి అందజేశారు. వారి కుమారులు రోహిత్ కుమార్, సాత్విక్ దుర్గారావు, పుట్టినరోజు సందర్భంగా బహుకరించినట్లు తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది స్థానిక నాయకుల సమక్షంలో చిన్నారులకు కేకు కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. తమ పిల్లల పుట్టినరోజు సందర్భంగా ఆసుపత్రికి టేబుల్స్ బహకరించడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, కౌన్సిలర్లు ఎండగుడి నాగబాబు, కోణాల వెంకట రమణ, పెండ శ్రీను, మామిడి లలిత,కర్రోతు గాంధీ, రాతికింది సతీష్, ,మైరాల నాగు, తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప అన్న సమారాధన కార్యక్రమం

**– పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దంపతులు**



**అనపర్తి,మేజర్‌న్యూస్ :** శివరాత్రి పురస్కరించుకుని మండలంలోని, పాలమూరు గ్రామంలో శివాలయ ప్రాంగణంలో శనివారం గొప్ప అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం శివరాత్రి పూర్తయిన తదుపరి అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. అట్లే ఈ సంవత్సరం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమానికి అనపర్తి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. గ్రామంలో శివాలయం నూతన నిర్మాణం గావించి, స్వామివారిని ప్రతిష్టించి 9 వసంతాలు పూర్తయింది. శివాలయం నూతన పునర్ ప్రారంభం నుండి ప్రతి సంవత్సరం ఆలయ ప్రాంగణంలో పొలమూరు గ్రామ ఉపసర్పంచ్ సత్తి సూరారెడ్డి బ్రదర్స్, గ్రామ ప్రజలు, భక్తుల సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దంపతులు ముందుగా స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పొలమూరు గ్రామ మరియు పరిసర గ్రామాలలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని, స్వామివారి అన్న ప్రసాదమును స్వీకరించారు. వచ్చిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

# లింగంపర్తిలో జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం



ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : మండలంలో లింగంపర్తి గ్రామంలో జనసేన ప్రత్తిపాడు నియోజవర్గ నాయకులు, దివంగత వరుపుల తమ్మయ్య బాబు కుమారుడు వరుపుల సాయి ఆధ్వర్యంలో జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పరుపుల సాయి మాట్లాడుతూ కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల రామస్వామి ఆదేశాల మేరకు లింగంపర్తి గ్రామంలో ఉద్యమి సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ప్రతి ఒక్కరూ సభ్యత్వం నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు కలారి శ్రీనివాసరావు, భద్రవరం గ్రామ సర్పంచ్ కూనపరెడ్డి సుబ్బారావు, వరుపుల అప్పనపల్లి తదితర జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# మార్చి 14వ తేదీన జాతీయ లోక్ అదాలత్

**– రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కారం**

**– 12వ అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీహరి**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** మార్చి 14న తేదిన పిఠాపురం పట్టణంలోని 12వ అదనపు జిల్లా జడ్జి కోర్టు కాంప్లెక్స్‌లో జాతీయ లోక్ అదాలత్ నందు 3 బెంచులు నిర్వహిస్తున్నట్లు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ మరియు 12వ అదనపు జిల్లా జడ్జి ఎం. శ్రీహరి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. విచారణలో ఉన్న కేసులు రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకొనే వీలు కక్షిదారులకు కల్పించబడుతుందని, కావున కక్షిదారులు ఈ యొక్క సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సివిల్, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, చెక్ బౌన్సు కేసులు, మోటారు వాహన ప్రమాద కేసులు, ట్రాఫిక్ చలానా కేసులు, కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు, ఈ జాతీయ లోక్ అదాలతో పరిష్కరించుకొని అప్పీలు లేని అంతిమ తీర్పు పొందవచ్చుని, తద్వారా తమ యొక్క విలువైన సమయాన్ని, ధనాన్ని వృధా కాకుండా సత్వర న్యాయం పొందగలరని ఆశిస్తున్నానన్నారు.

# సామర్లకోట కౌన్సిల్ మళ్లీ వాయిదా



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** కోట మున్సిపల్ కౌన్సిల్ సమావేశం కోరం లేక మళ్లీ వాయిదా పడింది. ఇన్చార్జ్ కమిషనర్ డి.ఈ. కే.శశిధర్ శనివారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని చైర్మన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. కానీ కౌన్సిల్ సమావేశానికి హాజరు కావలసిన సభ్యులంతా రాకపోవడంతో కోరం లేక సమావేశాన్ని వాయిదా వేశారు. గత కొంతకాలంగా పలు సమావేశం కోరం లేకపోవడం వల్ల, మెజార్టీ వైసిపి సభ్యులు హాజరు కాకపోవడంతో తరచు వాయిదా పడుతోంది. శనివారం సాధారణ కౌన్సిల్ సమావేశం ప్రారంభించగా కేవలం ముగ్గురు సభ్యులు మాత్రమే హాజరు కావడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లుగా చైర్మన్ అరుణ కృష్ణమూర్తి ప్రకటించారు.

# అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన మంత్రి దుర్గేష్



పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి మండల సర్వసభ సమావేశంలో మంత్రి దుర్గేష్ మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఫిబ్రవరి 28వ తేదీ శనివారం పెరవలి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షులు కార్చెర్ల సీతారామ ప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక సంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు కందుల దుర్గేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, గ్రామాల్లో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్య రంగాలకు సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చెయ్యాలని సంబంధిత అధికారులకు మంత్రి దుర్గేష్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పదవి కాలం ముగుస్తున్న సర్పంచులు భావన మధు పూర్ణచందు, వీరమల్ల నాగలక్ష్మి, కోటిపల్లి శ్రీదేవి, పోలిశెట్టి బాలా జీ, గంగోలు సీతమ్మ, నల్లాకుల వెంకటేశ్వరరావు, కేత త్రిమూర్తులు, మండా హైమావతి లను ఘనంగా సన్మానించారు. మండలంలో క్షయరోగులను దత్తత తీసుకున్న దాతలను అభినందించారు. ఇటీవల గ్రూప్ 2లో ఎక్సైజ్ ఎస్సైగా సెలెక్ట్ అయిన ముక్కామల పంచాయతీ కార్యదర్శి పి ప్రవీణ్ కుమార్‌ను అభినందించారు.

# రోటరీ చరిత్రలో మనమందరం భాగస్వామ్యమవుదాము





– డాక్టర్ కళ్యాణ్
– ర్యాలీ ద్వారా కోటి రూపాయలు సేకరణ
– బాబీకి స్టాండింగ్ ఒవేషన్
– రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సమావేశం అదుర్స్

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** "పోలియో ఫండ్ రైజింగ్ ర్యాలీ–2026" పేరిట ఇచ్ఛాపురం నుండి విజయవాడ వరకు నిర్వహించే సైకిల్ రైడర్స్‌కి నగరంలో ఘనంగా స్వాగతం పలికారు. గోల్డెన్ జూబ్లీ క్లబ్ సమావేశం క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ అధ్యక్షతన రోటరీ క్లబ్ కాకినాడ, రోటరీ సెంట్రల్, రోటరీ సన్‌రైజ్, రోటరీ గ్రీన్ సిటీ క్లబ్బుల జాయింట్ మీటింగ్ ఘనంగా జరిగింది. రోటరీ అసిస్టెంట్ గవర్నర్ అప్పసాని కృష్ణకుమారి వంద డాలర్ల తాలూకు చెక్కును డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తికి అందజేసి పర్యటన విజయవంతం అవ్వాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. డాక్టర్ గోపి ఆధ్వర్యంలో సైకిల్ రైడర్స్ బృందాన్ని ఘనంగా సత్కరించి జ్ఞాపకాలు అందజేశారు. ఇదే వేదికపై రోటరీ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మరియు సతీమణి ఆండాళ్ లను కూడా ఘనంగా సత్కరించారు. రోటరీ కాకినాడ క్లబ్ అధ్యక్షులు తడాల బుజ్జి మాట్లాడుతూ ఇప్పటివరకు 32 రోటరీ క్లబ్ లను డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి సందర్శించారని మిగిలిన 32 క్లబ్బులను సందర్శించి సైకిల్ రైడర్స్ లక్ష్యాన్ని పూర్తి చేయడం జరుగుతుందన్నారు. బాబిని గవర్నర్ డా.కళ్యాణ్ చేతుల మీదుగా అందరూ ఘనంగా సత్కరించారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ నుండి అయిదు లక్షల రూపాయిలను అందచేస్తానని డా.గోపి ప్రకటించారు. ముఖ్యఅతిథిగా రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పాల్గొని ప్రసంగిస్తూ సైకిల్ రైడింగ్ ద్వారా పోలియో ఫండ్ రైజింగ్ చేయాలన్న ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ సైకిల్ యాత్ర ద్వారా సుమారు కోటి రూపాయలు సేకరించాలన్నదే తన లక్ష్యమని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ప్రకటించారు. మార్చి 10 లోగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నదే తన ఆశయమని అన్నారు. తనతో పాటు పి.మల్లికార్జున రావు, టి.గోపాల్ రాజ్, భాస్కర్ రెడ్డి కూడా ఈ సైకిల్ రైడింగ్ లో వున్నారని, వారందరి స్ఫూర్తితో సైకిల్ యాత్ర చేస్తున్నానని చెప్పారు. చరిత్ర రాసే ఈ సమయంలో రోటరీ సభ్యులుగా మనమందరం భాగస్వాములు అయ్యాయన్న ఆత్మ తృప్తితో మన సహకారాన్ని అందిద్దామని, మన పేరుకు కూడా చరిత్రలో వుంటుందని డాక్టర్ కళ్యాణ చక్రవర్తి అన్నారు.రోటరీ క్లబ్ సమావేశంలో సన్ షైన్ ద్వారా 7650 సేకరించగా వచ్చిన మొత్తాన్ని పోలియోఫండ్‌కు అందజేస్తున్నట్లు డాక్టర్ గోపి ప్రకటించారు.కార్యక్రమంలో డాక్టర్ సానా ప్రవీణ్, కోశాధికారి ఉదయ చక్రవర్తి, పాండురంగారావు, రాజశేఖర, శామ్యూల్, వాకచర్ల సూర్యం, లంక సాయిబాబు, ఎస్.ఎస్.బలరామ్, భూల్చంద్ సీతాపతిరావు, జీ.కే. శ్రీనివాస్, నల్లమిల్లి మాచారెడ్డి, బదిరెడ్డి వెంకన్న, నరహరిశెట్టి రవికృష్ణ, డా.పవన్, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి -బొల్లా పుల్లయ్య



**ఏటపాక, మేజర్ న్యూస్ :** సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి అని టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య అన్నారు. పోలవరం జిల్లా ఏటపాక మండలంలోని గన్నవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్లను ముందుగానే ఇంటింటికీ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య పాల్గొని వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు స్వయంగా పెన్షన్లు అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బొల్లా పుల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని చెప్పారు. ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు వంటి ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు పెన్షన్ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ జయ పాల్గొన్నారు.

# పేదల సేవలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం





– నియోజకవర్గ వ్యాప్తంగా లబ్ధిదారులకు రూ.18.26కోట్ల పంపిణీ

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం పేదల సేవలో ముందుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ప్రతీ నెలా ఒకటో తేదీన పింఛన్లను అందించడం, ఒకటో తేదీన సెలవు అయితే అంతకు ముందు రోజే పింఛన్లను అందించడం వారి నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. రావులపాలెం మండలం రావులపాడులో శనివారం ఆయన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. నాలుగు మండలాల్లో 57 గ్రామాలకు చెందిన 42వేల మందికి రూ.18.26 కోట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. దేశంలో అధికంగా పింఛన్లు ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. రూ.4 వేలు పింఛను అందిస్తున్న ఏకైక రాష్ట్రం మనదన్నారు. ప్రభుత్వ పరంగా పేదవర్గాలకు నేరుగా నగదు అందిస్తున్న అతి పెద్ద కార్యక్రమం దేశంలో ఇదేనని అన్నారు. ఈనాడు పింఛన్లు అందుకున్న ప్రతీ ఒక్కరి కళ్లలో ఆనందం కనపడుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛన్లను పెంచడం జరిగిందన్నారు. రూ.3 వేల పింఛను రూ.4 వేలకు జరిగిందన్నారు. దివ్యాంగుల పింఛను రూ.6000, మిగిలినవారికి సైతం రూ.10 వేలు, రూ.15 వేల వరకూ పెంచిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. స్పౌజ్ పింఛన్లు వెంటనే అందించడం జరుగుతుందన్నారు. పింఛన్ల పంపిణీలో పాల్గొన్న నాయకులకు, ప్రభుత్వ అధికారులకు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పేదల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ ధ్యేయం

– ఎమ్మెల్యే యనమల దివ్య ఇంటింటికీ వెళ్లి పెన్షన్ల పంపిణీ



**తొండంగి, మేజర్ న్యూస్ :** 37,211 మందికి రూ. 16.35 కోట్ల 'ఎన్టీఆర్ భరోసా' అందజేత.ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పేద ప్రజల ఆర్థిక స్వావలంబన కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తుని ఎమ్మెల్యే యనమల దివ్య పేర్కొన్నారు. శనివారం తొండంగి మండలం శృంగవృక్షం గ్రామంలో సీనియర్ నేత యనమల రాజేష్‌తో కలిసి ఆమె ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి లబ్ధిదారుని పలకరిస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆరా తీశారు. ముఖ్యంగా వృద్ధులు, వితంతువులకు నెలకు అందిస్తున్న 4,000 రూపాయల పెన్షన్ వారి ఆర్థిక అవసరాలకు ఏ విధంగా ఉపయోగపడుతోందో అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యనమల దివ్య మాట్లాడుతూ 'ఇది ప్రజా ప్రభుత్వం.. పేదల ప్రభుత్వం. రాష్ట్రం ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పటికీ, పేదల సంక్షేమం కోసం వెనకడుగు వేయకుండా పెన్షన్లను పెంచి అందిస్తున్నాం. తుని నియోజకవర్గంలో మొత్తం 37,211 మంది లబ్ధిదారులకు నెలకు 16 కోట్ల 35 లక్షల 55 వేల రూపాయలను ఎన్టీఆర్ భరోసా కింద పంపిణీ చేస్తున్నాం' అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు చొక్కా అప్పారావు, దూలం అప్పారావు, కొయ్యా సూరిబాబు, కోడా వెంకటరమణ, బదే మంగ, దూలం వీరబాబు మరియు ఇతర పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తొలిపావంచ వద్ద శ్రీ సత్యదేవుని దర్శించుకున్న ప్రముఖులు



**అన్నవరం, మేజర్ న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారిని తొలిపావంచ వద్ద ఒడిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబు మరియు మాజీ రాజ్య సభ సభ్యులు యార్లగడ్డ లక్ష్మి దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. శ్రీ స్వామివారి దర్శనం అనంతరం ఆలయ అధికా రులు శ్రీ స్వామి వారి శేష వస్త్రము, శ్రీ స్వామివారి ప్రసాదము అందజేశారు.

## పేదలకు సేవ చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

– మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** పేదల సేవలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత ఫించన్లు పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పటిష్ఠంగా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రతీ నెలా ఫించన్లు పంపిణీ చేసే క్రమంలో సెలవు రోజు వస్తే ముందు రోజే ఫించన్లు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రంపచోడవరం గ్రామంలోని పెద్దగొట్టాలరేవు వీధిలో యన్‌టిఆర్ భరోసా ఫించన్లు ఎనుకోటి కొండమ్మ, ఎనుకోటి సత్యవతి, ఎనుకోటి నిరీక్షణ, బొలిశెట్టి పూర్ణ, సాగిన సత్తిరెడ్డి, వాడ్రేవు దుర్గా సురేష్‌కు మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ శుష్మ పెన్షన్ పంపిణి అధికారిణిగా పాల్గొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఫించన్లు అందించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

# విజయవంతంగా ముగిసిన 'అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్'





**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ (వీశీమీవీజు) ప్రాయోజకత్వంలో "లాజిస్టిక్స్ ప్రొఫెషనల్స్ కోసం అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్" ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం (23-02-2026 నుండి 28-02-2026 వరకు) శనివారం వాలెడిక్టరీ కార్యక్రమంతో విజయవంతంగా ముగిసింది. వర్క్‌షాప్ నోడల్ అధికారి మరియు విభాగాధిపతి డా.కె.మీరాసాహెబ్ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తున్నారు. వాలెడిక్టరీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూసీఈకే ప్రిన్సిపాల్ డా.కె.పద్మరాజు హాజరయ్యారు. గౌరవ అతిథిగా ఐఐఎం విశాఖపట్నం ప్రొఫెసర్ పి.శర్మ పాల్గొన్నారు.ముఖ్య అతిథి డా. కె.పద్మరాజు మాట్లాడుతూ, లాజిస్టిక్స్ రంగం దేశ ఆర్థికాభివృద్ధికి మూలస్తంభమని తెలిపారు. సరుకు రవాణా మరియు సరఫరా వ్యవస్థ సమర్థవంతంగా ఉంటే పరిశ్రమల ఉత్పాదకత, లాభదాయకత పెరుగుతాయని పేర్కొన్నారు. డిజిటల్ ట్రాకింగ్, ఆటోమేషన్ మరియు సప్లై చైన్ ఆప్టిమైజేషన్ వంటి ఆధునిక పద్ధతులను అవలంబించడం అవసరమని సూచించారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అభినందించారు. పాల్గొన్న ప్రొఫెషనల్స్ తమ సంస్థల్లో నేర్చుకున్న అంశాలను అమలు చేసి మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

గౌరవ అతిథి ప్రొఫెసర్ పి.శర్మ మాట్లాడుతూ, గ్లోబల్ సరఫరా వ్యవస్థల్లో పోటీ పడాలంటే వ్యూహాత్మక ఆలోచన, డేటా ఆధారిత నిర్ణయాలు మరియు సాంకేతిక పరిజ్ఞానం కీలకమని తెలిపారు. లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్‌లో సమగ్ర ప్రణాళిక, సమయపాలన మరియు ఖర్చుల నియంత్రణ అత్యంత ముఖ్యమని వివరించారు. విద్యాసంస్థలు మరియు పరిశ్రమల అనుసంధానం ద్వారా ప్రొఫెషనల్స్‌కు ప్రాక్టికల్ అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. భారతదేశం ప్రపంచ లాజిస్టిక్స్ హబ్‌గా ఎదగడానికి నైపుణ్యవంతులైన మానవ వనరులు అవసరమని అన్నారు.నోడల్ అధికారి డా. కె.మీరాసాహెబ్ కార్యక్రమ లక్ష్యాలు, నిర్వహించిన సెషన్లు మరియు పాల్గొన్నవారికి లభించిన ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు మరియు పరిశ్రమ నిపుణులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తుందని ఎంపీడీవో బి.కే.ఎస్.ఎస్. వెంకట్ రామన్ అన్నారు. శనివారం ఆత్రేయపురం చినపేటలో సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక భద్రతా పెన్షన్ పథకాలు నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పెన్షన్ సమయానికి అందేలా సచివాలయ సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి, ఆర్.వి.వి.ఎస్. ప్రసాద్, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆదిత్య నర్సింగ్ విద్యార్థినుల "కేపింగ్ & గ్రాడ్యుయేషన్ సెరిమనీ"







**కాకినాడ,మేజర్‌న్యూస్:** 2025-26విద్యాసంవత్సరంలో వైద్యసేవా రంగంలో ప్రవేశించిన ఆదిత్య విద్యాసంస్థల నర్సింగ్ విద్యార్థినులకు సంబంధించి 22వ & 23వ కేపింగ్ సెరిమనీ మరియు 18వ గ్రాడ్యుయేషన్ సెరిమనీ కార్యక్రమాన్ని ఆదిత్య అకాడమీ, శ్రీనగర్, కాకినాడ ప్రాంగణంలో శనివారంసాయంత్రం ఆహ్లాదకర వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ వైభవోపేతంగా నిర్వహింపబడింది.ముఖ్య అతిథులుగా ఏ.పి.ఎన్.ఎమ్.సి. రిజిస్ట్రార్ కె.సుశీల, గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ మేరి సుగుణమణి, ఆదిత్య విద్యాసంస్థల అధినేత డా॥ నల్లమిల్లి శేషారెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డా॥ ఎన్.సుగుణ రెడ్డి, ఆదిత్య నర్సింగ్ అకాడమి ప్రిన్సిపాల్ ఎన్.సంధ్యారాణి, వైస్-ప్రిన్సిపాల్ ఎస్.నవకుమార్ పాల్గొన్నారు.

ముందుగా ఛైర్మన్ డా॥ఎన్.శేషారెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలియజేసి, తల్లిదండ్రులకు, చదివిన ఆదిత్య విద్యాసంస్థకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డా॥ ఎన్.సుగుణ రెడ్డి మాట్లాడుతూ నర్సింగ్ విద్యార్థులు కోర్సు పూర్తయిన తరువాత ఇంకా ఉన్నత విద్యనభ్యసించాలని, ఇండియాలోనే కాకుండా ఫారిన్‌కంట్రీస్‌లో జాబులకు తగినంత శిక్షణ పొందాలన్నారు. గౌరవ అతిథులుగా విచ్చేసిన ఎ.పి.ఎన్.ఎమ్.సి. రిజిస్ట్రార్ మాట్లాడుతూ నర్సింగ్ విద్యను ఎంచుకొన్న విద్యార్థులకు బంగారు భవిష్యత్ ఉన్నదని, విదేశాల్లో ఉన్నత ఉద్యోగాలు అపారంగా ఉన్నాయన్నారు.

ప్రిన్సిపాల్ ఎన్.సంధ్యారాణి మాట్లాడుతూ ఇప్పటికే వేలాదిమంది ఆదిత్య విద్యార్థులు విదేశాల్లో ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారని, ప్రస్తుతం శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఆ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. అతిథులకు జ్ఞాపికలను, పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. నర్సింగ్ కాలేజ్, నర్సింగ్ స్కూళ్ళ ప్రిన్సిపాల్స్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# శ్రీ సత్య దేవుని సన్నిధిలో ఘనంగా శ్రీ స్వామివారి ప్రాకార సేవ



**అన్నవరం, మేజర్ న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధానంలో శనివారం కావడంతోఘనంగా ప్రాకార సేవ నిర్వహించారు. ముందుగా అర్చకులు సత్యదేవుడు అనంతలక్ష్మి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వివిధ రకాల పుష్పాలతో అలంకరించి తిరుచ్చి వాహనంపై ఆగావించి వేద పండితుల మంత్రోచ్ఛరణ, భక్తుల నామస్మరణతో మంగళ వాయిద్యాల నడుమ ఆలయం చుట్టూ ముమ్మార్ ప్రదక్షిణ గావించారు. ఈ ప్రాకార సేవా కార్యక్రమంలో ఆలయ అర్చకులు, దేవస్థానం అధికారులు మరియు దేవస్థానం సిబ్బంది, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వేట్లపాలెం బాణసంచా కేంద్రంలో జరిగిన ప్రమాద మృతులకు సిపిఎమ్ దిగ్భ్రాంతి




**సామర్లకోట, మేజర్ న్యూస్ :** వేట్లపాలెం గ్రామంలో బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 26 మంది మరణించడం పట్ల సిపిఐ (యం) కాకినాడ జిల్లా కమిటీ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ప్రమాదంలో చనిపోయిన వారికి సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం చనిపోయిన వారి కుటుంబాలకు 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ(యం) జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది. ఇంకా 9మంది పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తున్నది. వారికి మెరుగైన వైద్య సహాయం ప్రభుత్వమే అందించాలని కోరింది. బాణసంచా సామాగ్రి నిల్వ, తయారీ ఇతర అంశాల్లో పరిశ్రమల యాజమాన్యం తగు రక్షణ చర్యలు, జాగ్రత్తలు తీసుకోకపోవడం, అధికారుల పర్యవేక్షణ లోపం వల్లనే ఇటువంటి ఘటనలు పదేపదే జరుగుతున్నాయి. ఇవి పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ (యం) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, జిల్లా కమిటీ సభ్యులు దువ్వా శేషుబాబ్జి, నీలపాల సూరిబాబు, సిపిఎం పెద్దాపురం జిల్లా కమిటీ సభ్యులు దారపురెడ్డి క్రాంతి కుమార్, శ్రీనివాస్, గడిగట్ల సత్తిబాబు లు సంఘటన స్థలానికి పరిశీలించారు.

# శ్రీశ్రీనివాసం.. మనసా స్మరామి

### భక్త జనంతో శోభిల్లిన వాడపల్లి క్షేత్రం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడ పల్లి క్షేత్రానికి శనివారం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వేకువ జామున సుప్రభాత సేవ, తొలి హారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనా లకు అనుమతినిచ్చారు. ఆలయ పరిసరాలన్నీ భక్తుల గోవిందనామస్మరణతో ప్రతిధ్వ నించాయి. స్వామివారికి సుప్రభాత సేవ నీరాజనం మంత్రపుష్పం, పుణ్యా వచనం, కళ్యాణం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపింది. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. శనివారం స్వామివారి ఆదాయం రూ.65 లక్షలు సమకూరింది. ఆలయంలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# రేషన్ మాఫియా గుట్టురట్టు

## ‘సూర్య’ దెబ్బకు కదిలిన యంత్రాంగం!

**- డి.ఎస్.ఓ. సత్యనారాయణ రాజు పర్యవేక్షణలో మెరుపు విచారణ.. - 69వ షాపు సస్పెన్షన్! .. 49వ షాపు ‘డిజిటల్’ మాయాజాలంపై ఉచ్చు!**
**- బినామీల చేతుల్లో ఎఫ్‌పి షాపులు**









**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**
జగన్నాథపురంలో పట్టుబడిన 43 బస్తాల రేషన్ బియ్యం వ్యవహారం జిల్లాలో పెను సంచలనం సృష్టిస్తోంది. ‘సూర్య’ ప్రచురించిన కథనంతో అప్రమత్తమైన యంత్రాంగం, నిందితుల గుట్టు రట్టు చేసే పనిలో పడింది. జిల్లా పౌర సరఫరాల అధికారి (డిఎస్‌వో) సత్యనారాయణ రాజు స్వయంగా రంగంలోకి దిగి, ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా విచారణను పర్యవేక్షిస్తున్నారు. ఆయన ఆదేశాలతో ఎం.ఎస్.ఓ. శ్రీనివాస్ జరిపిన తనిఖీల్లో దిమ్మతిరిగే నిజాలు బయటపడ్డాయి.

**69వ నంబర్ షాపు: ముగిసిన ఆథరైజేషన్..**
**వెలుగులోకి రాంబాబు లీలలు!**

ఈ షాపు డీలర్ భర్త వెంగలపుడి వీరరామకృష్ణ అలియాస్ రాంబాబు పేరు వన్ టౌన్ పోలీసులు ఎఫ్ఐఆర్‌లో ఉండటంతో, డి.ఎస్.ఓ సత్యనారా యణ రాజు తక్షణమే స్పందించి ఈ షాపు సేల్స్ నిలిపివేస్తూ కఠిన ఆదేశాలు జారీ చేశారు. విచారణలో ఈ షాపుపై లోతైన వ్యవహారం సాంకేతికంగా డిఎస్ఓ నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా పోలీసులు పట్టుకున్న 43 బస్తాలలో 13 బస్తాలు “శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్, దుగ్గుదూరు” పేరుతో ఉన్నట్లు గుర్తించారు. సరిగ్గా అవే బ్రాండ్ బస్తాలు 69వ నంబర్ షాపు నిల్వలో కూడా ఉన్నట్లు, ఇక్కడి నుండే బియ్యం తరలినట్లు ఆధారాలు బలపడ్డాయని సమాచారం. మిగిలిన 7 బస్తాలపై స్టిక్కర్లు లేకపోవడంతో అవి ఎక్కడివనే దానిపై ఆరా తీస్తున్నట్లు సమాచారం.

**49వ నంబర్ షాపు:**
**23 బస్తాల ‘డిజిటల్’ మాయాజాలంపై లోతైన విచారణ!**

49వ నంబర్ షాపు వ్యవహారంలో జరుగుతున్న మోసం అధికారులనే విస్మయానికి గురిచేస్తోంది. పోలీసులు స్వాధీనం చేసుకున్న 23 బస్తాలపై ఉన్న “జానకి రామ ఆర్&బి ఆర్ ఎం వాకాడ” స్టిక్కర్లు, 49వ షాపులో ప్రస్తుతం ఉన్న నిల్వతో పక్కాగా సరిపోలాయి.

**రికార్డుల మాయాజాలం :** ఆన్‌లైన్ సేల్స్ రిజిస్టర్ ఎఫ్‌పిఎస్ ఐపి 0483049 ప్రకారం ఈ నెలలో 7725.0 కేజీల బియ్యం వచ్చింది. రికార్డుల్లో 1230.0 కేజీల అనగా సుమారు 24.6 బస్తాలు పంపిణీ జరిగినట్లు చూపిస్తోంది.

**సాంకేతిక విచారణ :** పక్కదారి పట్టిన ఆ23 బస్తాలను కవర్ చేయడానికి, లబ్ధిదారులకు బియ్యం ఇవ్వకుండానే ఈ-పోస్ మిషన్లలో కావాలని డమ్మీ సేల్స్ చూపించారా అన్న కోణంలో డి.ఎస్.ఓ పర్యవేక్షణలో ఎం.ఎస్.ఓ శ్రీనివాస్ లోతైన విచారణ జరుపుతున్నారు. ఈ పంపిణీ ఏ సమయంలో జరిగింది? ఆ సమయంలో మిషన్ ఎక్కడ ఉంది?అనే సాంకేతిక వివరాల నివేదిక ఆధారంగా డీలర్‌పై కఠిన చర్యలు తీసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.

**బినామీల దందా.. బాధ్యత ఎవరిది?**

అసలు డీలర్ కాకుండా ఆనంద్ యాదవ్ అనే వ్యక్తి ఇక్కడ బినామీగా వ్యవహరిస్తూ షాపును నడుపుతుండటం, రక్త సంబంధీకులు కాకుండా వేరే వ్యక్తులను ఈ-పోస్ సిస్టమ్‌లోకి అనుమతించడంపై అధికారులు సీరియస్ అయ్యారు. దీనికి బాధ్యత వహించేది ఎవరు? అనే ప్రశ్నపై విచారణ సాగుతోంది. జాయింట్‌కలెక్టర్ అపూర్వభరత్ మార్గ దర్శకత్వంలో, డి.ఎస్.ఓ. సత్యనారాయణరాజు చూపిస్తున్న పారదర్శకత రేషన్ మాఫియా వెన్నులో వణుకు పుట్టిస్తోంది.

# వేటపాలెం ‘వినాశనం’...

# శ్రీ సూర్య ఫైర్ వర్క్స్‌లో భారీ విస్ఫోటనం















**- పచ్చని పల్లెలో పేలిన మృత్యు కుంపటి..**
**- ఛిద్రమైన 23 నిండు ప్రాణాలు!**
**- రెక్కాడితే గానీ డొక్కాడని బతుకులు..**
**- రంగుల బాణసంచా వెనుక రక్తపు చారలు!**
**- యజమాని లాభమే పరమావధి**
**- అధికారుల మామూళ్ల మత్తు- విలపిస్తున్న వేటపాలెం!**

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**అది ఫిబ్రవరి 28, శనివారం మధ్యాహ్నం 2:30 గంటల సమయం.. ఒక చిన్న పల్లెటూరు.. కల్మషం లేని మనుషులు.. రెక్కాడితే గానీ డొక్కాడని పేదరికం. పండగ వెలుగుల కోసం లోకానికి టపాసులు పంచే ఆ చేతులు.. నేడు అగ్నికీలల్లో కలిసిపోయి అస్థిపంజరాలయ్యాయి. సామర్లకోట మండలం వేటపాలెం శివార్లలోని ‘శ్రీ సూర్య ఫైర్‌వర్క్స్’ అనే మృత్యుకూపంలో సంభవించిన ఈ పెను విస్ఫోటనం.. 20 కుటుంబాల దీపాలను ఆర్పేసింది. ఇది ప్రమాదం కాదు.. లాభమే ధ్యేయంగా సాగుతున్న ‘వ్యాపార హత్య’!

**కన్నీటి గాథలు: ఒక్కో ఇంట్లో ఒక్కో శోకం**

వేటపాలెంలో ఇప్పుడు ఏఇల్లు చూసినా కన్నీటి ప్రవాహమే. భర్త చనిపోయిన ఆ ఇల్లాలు, తండ్రి లేని ఆ పసిపిల్లల ముఖాలు చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది.“నాన్న వస్తూ వస్తూ చాక్లెట్లు తెస్తానన్నాడు.. ఇప్పుడు నల్లటి బొగ్గులా తిరిగి వచ్చాడేంటి అమ్మ?”అని ఆ చిన్నారి అడుగుతుంటే సమాధానం చెప్పలేక ఆతల్లి మౌనంగా విలపిస్తోంది. భార్య చనిపోయిన ఆ భర్త పరిస్థితి వర్ణనాతీతం. రేపటి నుంచి ఆ పిల్లలకి అన్నం కలిపి పెట్టేదెవరు?ఆఇంటికి వెలుగు నిచ్చే ఇల్లాలు మంటల్లో కలిసిపోతే.ఆ సంసారం చీకటిమయమై పోయి ంది. చేతికి అందివచ్చిన కొడుకు చనిపోతే, ఆ ముసలి తల్లిదండ్రుల కన్నీరు ఆగేదెలా? కొడుకు మీదఆశలుపెట్టుకున్నఆతలిదండ్రులబతుకుఇప్పుడు అగమ్యగోచరమైంది.

**లాభమే పరమావధి.. భద్రతకు తిలోదకాలు!**

యజమాని కంటికి కేవలం‘డబ్బు’ మాత్రమే కనిపిస్తోంది.. మనిషి ప్రాణం కాదు. నిబంధనల ప్రకారం అక్కడ ఉండాల్సిన మందుగుండు కంటే పది రెట్లు ఎక్కువగా నిల్వ చేశారు. లైసెన్స్ గడువుఉందా? భద్రతా ప్రమాణాలు పాటించారా? అనితనిఖీ చేయాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ అటువైపు కన్నెత్తి కూడా చూడలేదు. కనీసం మంటలు ఆర్పేందుకు నీటి సౌకర్యం కూడా లేని ఆషెడ్డులో 40 మందిని గొర్రెల్లా కుక్కి పనులు చేయించడం ఏ రకమైన న్యాయం?

**మృతుల వివరాలు – కన్నీటి జాబితా**

ఈ మృత్యుహోమంలో కాలి బూడిదైన వారిలో అడబాల శ్రీను (45), కె. కృష్ణయ్య (38), ఎస్. సత్యవేణి (32), వి.రవి (29), ఎం.కరుణ (35), జి.మంగ (40)తదితర 20మంది కార్మికులు ఉన్నారు. వీరి మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా ఛిద్రమవ్వడంతో డీఎన్ఏ పరీక్షల కోసం నమూనాలు సేకరించారు. పేలుడు జరిగిన వెంటనే క్షతగాత్రులను 108 వాహనాలు మరియు ప్రైవేట్ వాహనాల్లో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసి వైద్యులు చికిత్స అందిస్తున్నప్పటికీ, 80 శాతం పైగా కాలిన గాయాలతో ఉన్న వారి పరిస్థితి అత్యంత విషమంగా ఉంది.

**ఇన్సూరెన్స్ లేదు.. భవిష్యత్తు శూన్యం!**

ఇక్కడ పనిచేస్తున్న 40 మంది కార్మికులకు కనీస భీమా సదుపాయం లేదు. ఈఎస్ఐ, పీఎఫ్ వంటి కనీస సౌకర్యాలు కల్పించకుండా యజమాని వెట్టిచాకిరి చేయిస్తున్నాడు. చనిపోయినవారి కుటుంబాలకు కంపెనీ నుండి ఎలాంటి ఆర్థిక భరోసా దక్కే పరిస్థితి కనిపించడం లేదు. చుట్టుపక్కల గ్రామాల్లో కూడా ఇలాంటి బాణాసంచా షాపులు, తయారీ కేంద్రాలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. అనుమతులు ఉన్నవి కొన్ని అయి తే, రాజకీయ అండదండలతో సాగుతున్నవి మరెన్నో! అధికారుల తనిఖీ లు కేవలం కాగితాలకే పరిమితం కావడంతో, ప్రతి అడుగులోనూ మందుగుండు ముప్పు పొంచి ఉంది.

**ప్రజల డిమాండ్ – బాధ్యులెవరు? దర్యాప్తు ఎక్కడ?**

గతంలో ఉమ్మడి గోదావరి జిల్లాల్లో జరిగిన భారీ ప్రమాదాల్లో బాధితులకు ఒక్కొక్కరికి రూ.50 లక్షల పైగా పరిహారం అందిన సందర్భాలు ఉన్నాయి. అదే స్ఫూర్తితో మృతుల కుటుంబాలకు తక్షణమే రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి. పేలుడు జరిగిన సమయంలో ఎంత మొత్తంలో పేలుడు పదార్థాలు ఉన్నాయో లెక్క తేలాలి. అనుమ తులకు మించి స్టాక్ ఉంచినందుకు బాధ్యులైన అధికారులపై వేటు వేయాలి. నిందితుడైన యజమానిని వెంటనే అరెస్ట్ చేసి ‘బి.ఎన్.ఎస్’ చట్టం కింద కఠినంగా శిక్షించాలి. కాకినాడ జిజిహెచ్‌లో చికిత్స పొందు తున్నవారికి అవసరమైతే విదేశీ వైద్య సదుపాయం కూడా ప్రభుత్వం అందించాలని బాధితుల బంధువులు, ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

# జెఎన్టీయుకెలో ఘనంగా 'జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ - 2026'








**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో శనివారం భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 'జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ – 2026' కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. తూర్పు గోదావరి జిల్లా నోడల్ జిల్లాగా ఈ కార్యక్రమం జరిగింది."ఎమర్జెన్సీకి 50 సంవత్సరాలు– భారత ప్రజాస్వామ్యానికి పాఠాలు" అనే అంశంపై ప్రసంగ పోటీ నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన ప్రసంగిస్తూ, "వికసిత్ భారత్ 2047" అంటే అభివృద్ధి చెందిన భారతదేశం మాత్రమే కాకుండా, యువత స్వప్నాలతో నిర్మితమైన దేశమని తెలిపారు. దేశ భవిష్యత్తును రూపకల్పన చేయాల్సింది యువతేనని, కేవలం ఉత్సాహంతో కాకుండా లక్ష్యంతో కూడిన చర్చలు జరపాలని సూచించారు. "డిబేట్ విత్ ప్యాషన్ కాదు, డిబేట్ విత్ పర్పస్ కావాలి" అని అన్నారు. సాంకేతికత, ఆవిష్కరణలు, వ్యాపారం, పాలన, రాజకీయాలు వంటి ప్రతి రంగంలో యువత తమ పాత్రను గుర్తించి దేశ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. మంచి వ్యాపారం ద్వారా ఉపాధి కల్పించడం కూడా దేశ సేవేనని, రాజకీయాల్లోనే కాదు ప్రతి రంగంలో సేవ చేయవచ్చని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని జేఎన్టీయూకే ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జి.శ్యామ్ కుమార్ సమన్వయం చేశారు. ఆయన మాట్లాడుతూ, ప్రసంగ పోటీలలో సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. వారిలో ఐదుగురు ఉత్తమ వక్తలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసి పంపుతున్నట్లు వెల్లడించారు. విజేతలకు బహుమతులు అందజేసినట్లు ఆయన తెలిపారు.

విజేతల వివరాలు:
మొదటి స్థానం: చిట్టా శంకరరామ్ మాధవ్
– ప్రగతి ఇంజినీరింగ్ కాలేజ్, సూరంపాలెం
రెండవ స్థానం: విదూషి శాండిల్య
– ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజ్, సూరంపాలెం
మూడవ స్థానం: శ్రుతి మేధా మిశ్రా
– ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజ్, సూరంపాలెం
నాలుగవ స్థానం: ఎం.కుసుమ దేవి
– యూసీఈకే, జేఎన్టీయూకే, కాకినాడ
ఐదవ స్థానం: ఎం.ప్రియాంక
– శ్రీనివాస ఇంజినీరింగ్ కాలేజ్, అమలాపురం

ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్. శ్రీనివాసరావు, ఓఎస్డీ ప్రొఫెసర్ డి.కోటేశ్వరరావు, యూసీఈకే ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.పద్మరాజు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా రావులపాలెం వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు

రావులపాలెం, మెజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి రావులపాలెంలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 5వ రోజు నిర్వహించిన గరుడ వాహన సేవలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గరుడ వాహనంపై విహరిస్తున్న స్వామివారి పల్లకిని భక్తి భావంతో మోసి, స్వామివారి కరుణ కటాక్షం పొందారు. "గోవింద... గోవింద..." అనే నామస్మరణతో ఆలయ ప్రాంగణం భక్తి మయంగా మారింది. గరుడ వాహన సేవను దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రావులపాలెం మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.



# పశువులపై దాడి చేసిన పెద్ద పులి





**– జనవాసాలకు దూరంగా తరలించాలని వినతి**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో పెద్దపులి పశువులపై దాడి చేయడంతో గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా అటవీ ప్రాంతంలో స్వైర విహారం చేస్తున్న పెద్దపులి రంపచోడవరం మండలం తాళ్లపాలెం గ్రామం వద్ద పశువులపై శుక్రవారం రాత్రి దాడి చేయడం జరిగింది. ఫోక్స్ పేట అటవీ రేంజ్ పరిధిలో అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. పులి సంచారంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, బయట ప్రాంతాల్లో తిరగవద్దని గ్రామాల్లో అవగాహన సదస్సులు పెడుతున్న అటవీ శాఖ అధికారులు ఇప్పటి వరకు పెద్దపులిని పట్టుకునేందుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. గిరిజన గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరించడం, మరోవైపు పెద్ద కొండ తాళ్లపాలెం గ్రామాల్లో పశువుల పై దాడి చేయడంతో ఏ క్షణాన పులి వల్ల ఆపద వస్తుందోనని గిరిజనులు భయపడుతున్నారు. పులి భయం వల్ల గిరిజనులు స్వేచ్ఛగా ఇళ్లు వదిలి బయట పనులు చూసుకోలేని పరిస్థితులు నెలకొన్నాయి. పులి గ్రామాల్లో చొరబడక ముందే దాన్ని పట్టుకొని దూర ప్రాంతాలకు తరలించాలని ప్రజలు అటవీశాఖ అధికారులను కోరుతున్నారు. శ్రీశైలం అటవీ ప్రాంతం నుండి వచ్చిన ప్రత్యేక అటవీ వన్యమృగ సంరక్షణ టీం సభ్యులు శనివారం మండలంలో తాళ్లపాలెం అటవీ ప్రాంతంలో పర్యటించి పెద్దపులి సంచారంపై పరిస్థితులు సమీక్షించారు. కాగా పెద్దపులి అటవీ ప్రాంతంలో సంచరించడం ట్రాకర్ సిగ్నల్ ద్వారా గమనిస్తున్నామని, ఇప్పటివరకు గ్రామాల్లో పులి జాడ కనబడలేదని అందువల్ల ప్రజలు పెద్దగా భయపడవలసిన అవసరం లేదని గ్రామాల్లో అటవీశాఖ అధికారులు సమావేశాలు నిర్వహిస్తున్నారు. పులి గిరిజన గ్రామాల మధ్య సంచరించడం వల్ల అటవీ ప్రాంతంలో వ్యవసాయ పనులు, ఇతర జీవనాధార ఉపాధి పనులు చేసుకోలేకపోతున్నామని, కాబట్టి పులిని పట్టుకొని దూర ప్రాంతాలకు తరలించాలని గిరిజనులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. పెద్దపులి భయంతో గిరిజన ప్రాంతాలకు వచ్చేందుకు పర్యాటకులు భయపడే పరిస్థితులు నెలకున్నాయి.

## పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**– ప్రభుత్వ విప్ యనమల దివ్య**



**తుని, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పారదర్శక పాలన చూసి ప్రజలు మురిసిపోతున్నారని, అభివృద్ధి–సంక్షేమ పథకాల అమలుతో "వైసీపీ నెవర్ ఎగైన్ – టీడీపీ వన్స్ ఎగైన్" అనేది అక్షర సత్యమని ప్రభుత్వ విప్ యనమల దివ్య అన్నారు. శనివారం తేటగుంట క్యాంప్ కార్యాలయంలో సీనియర్ నేత యనమల రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన 26 మంది లబ్ధిదారులకు రూ. 13,46,412 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యనమల దివ్య మాట్లాడుతూ ఆరోగ్య పరంగా, ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వారిని ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. నియోజకవర్గంలో ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇందులో భాగంగానే నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం తాజాగా రూ.20 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని, రాబోయే రోజుల్లో తుని నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతంనీడి అబ్బాయి, యినుగంటి సత్యనారాయణ, అంకంరెడ్డి రమేష్, చొక్కా అప్పారావు, పోతల సూరిబాబు, పోలిశెట్టి రామలింగేశ్వర రావు, అప్పన రమేష్, పేరూరి కృష్ణ, అంకంరెడ్డి బుల్లిబాబు, తమరాన సత్యనారాయణ, సుర్ల బోడయ్య, తమరాన వరలక్ష్మీ రామకృష్ణ తదితర ముఖ్య నేతలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలకు ఎల్ఈడి లైట్లు, బల్బుల పంపిణీ



**రంపచోడవరం,మేజర్‌న్యూస్:** రంపచోడవరం, దేవీపట్నం మండలాల పరిధిలోని 156 అంగన్వాడీ కేంద్రాలకు ఎల్ఈడి ట్యూబ్ లైట్లు, ఎల్ఈడి బల్బులు పంపిణీ చేయడం జరిగింది. ఆస్ట్రేలియా నివాసి ఏ.నాగమణి, అమెరికా నివాసులు నిహారిక, మధులిఖ ఆర్థిక సహకారంతో మొత్తం రూ.30,000 విలువ చేసే 100 ఎల్ఈడి ట్యూబ్ లైట్లు, 100 ఎల్ఈడి బల్బులు అందజేశారు. ఈ సామగ్రి ఐసిడిఎస్ సీడీపీఓ ఉమా చేతులు మీదుగా శనివారం అంగన్వాడీ టీచర్లకు అందజేశారు. ఈ సందర్భంగా కె.ఎస్.మూర్తి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ఇంకా అనేక సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రతీ అంగన్వాడీ కేంద్రంలో ట్యూబ్ లైట్లు, బల్బులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్లు కె.బాపిరాజు, కె.కృష్ణ, అంగన్వాడీ సూపర్వైజర్లు సిహెచ్. వీరరాఘవ, జయలక్ష్మి, జీ.కె.కుసుమకుమారి, వెంకటలక్ష్మి, అమ్మాజీ, రామలక్ష్మి, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకన్న సన్నిధిలో నటులు సంగీత్ శోభన్



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారిని సినీ నటుడు సంగీత్ శోభన్ కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పరికి స్వామి చరిత్ర గురించి వివరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా సంగీత్ శోభన్ స్వామివారికి 442 గ్రాముల బరువుగల వెండి పుష్పమాలను అందించారు.

# డిఎడ్ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ఉపాధ్యాయ శిక్షణ (డి.ఎడ్) కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం.చినబాబు, సైన్స్ అధ్యాపకురాలు డి.ఎ.కె.ఎన్.లక్ష్మీ, అధ్యాపక బృందం ఎస్ సూర్యనారాయణ, డాక్టర్ జి భాస్కర్, జె.వెంకటలక్ష్మి, ఎం.సామ్రాజ్యం, కె.బాపిరాజు దొర, రాజా సిద్ధార్థ, పి.లక్ష్మణ్ ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవం సందర్భంగా పలు ప్రదర్శనలు నిర్వహించారు. మొదటి సంవత్సరం, రెండో సంవత్సరం ఛాత్రోపాధ్యాయులు 16 ప్రాజెక్టులు, 16 పోస్టర్ ప్రజెంటేషన్ లు ప్రదర్శించడం జరిగింది.

ఇందులో భాగంగా ఆటోమెటిక్ సోలార్ ట్రాకర్ అను ప్రయోగానికి మొదటి బహుమతి లభించింది. ఈ ప్రయోగాన్ని బి.అనిత, సిహెచ్. భారతి, ఆర్.రాములమ్మ, కె.దుర్గ భవానీ, కె.వెంకటగిరి తయారు చేయడం జరిగింది. న్యూక్లియర్ పవర్ ప్లాంట్ అను మరో ప్రాజెక్టుకు రెండో బహుమతి లభించింది. ఈ ప్రాజెక్టును ఎస్.ప్రవీణ్, కె.ప్రభాస్, కె.స్వర్ణలత, కె.రజిని, పి.రామ్ చరణ్ తయారు చేయడం జరిగింది. మొదటి, ద్వితీయ బహుమతులు పొందిన ఛాత్రోపాధ్యాయుల్ని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది అభినందించి, విజేతలకు బహుమతులు అందించడం జరిగింది. సైన్స్ దినోత్సవం సందర్భంగా నాచురల్ ఫ్రిడ్జ్, ఆటోమేటిక్ స్టెయిర్ కేస్ లైట్, జియోగ్రఫీ సాటిలైట్, డ్రైనేజీ క్లీనింగ్, త్రీ టైప్స్ ఆఫ్ కరెంట్, ప్రివెన్షన్ ఆఫ్ రోడ్ యాక్సిడెంట్, టర్న్ ప్లాస్టిక్ వేస్టేజ్ ఇన్ టు ఫ్రీ ఎలక్ట్రిసిటీ, రైన్ డిటెక్షన్ సెన్సార్, గ్రావిటేషన్ ఫోర్స్, ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్, కోల్ థర్మల్ పవర్ ప్లాంట్, ఎయిర్ పొల్యూషన్ కంట్రోల్, డ్రిప్ ఇరిగేషన్ సిస్టం వర్కింగ్ మోడల్స్ ప్రదర్శించడం జరిగింది. సైన్స్ డే సందర్భంగా జరిపిన ఈ ప్రాజెక్టులను చూడడానికి గవర్నమెంట్ హైస్కూల్, ఆశ్రమ బాలుర పాఠశాల రంపచోడవరం, పెద్దగెద్దాడ ఎంపీపీ స్కూలు, చినగెద్దాడ ఎంపీపీ స్కూలు, ముసురుమిల్లి ఆశ్రమ పాఠశాల, చినబారంగి జిపిఎస్, బోర్న గూడెం జిపిఎస్, రంపచోడవరం ఎంపీపీ స్కూల్, జాగరంపల్లి ఎంపీపీ స్కూల్ పలు పాఠశాలల విద్యార్థులు, అగ్రికల్చర్ పాలిటెక్నిక్ విద్యార్థులు, పలువురు ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ప్రాజెక్టులు తయారు చేసిన ఛాత్రోపాయల్ని కళాశాల ప్రిన్సిపాల్ పలువురు అభినందించారు.

# గొప్ప అన్న సమారాధన కార్యక్రమం

**– పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దంపతులు**



**అనపర్తి,మేజర్‌న్యూస్ :** శివరాత్రి పురస్కరించుకుని మండలంలోని, పాలమూరు గ్రామంలో శివాలయ ప్రాంగణంలో శనివారం గొప్ప అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం శివరాత్రి పూర్తయిన తదుపరి అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. అట్లే ఈసంవత్సరం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమానికి అనపర్తి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. గ్రామంలో శివాలయం నూతన నిర్మాణం గావించి, స్వామివారిని ప్రతిష్టించి9 వసంతాలు పూర్తయింది. శివాలయం నూతన పునర్ ప్రారంభం నుండి ప్రతి సంవత్సరం ఆలయ ప్రాంగణంలో పొలమూరు గ్రామ ఉపసర్పంచ్ సత్తి సూరారెడ్డి బ్రదర్స్, గ్రామ ప్రజలు, భక్తుల సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమానికి పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దంపతులు ముందుగా స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పొలమూరు గ్రామ మరియు పరిసర గ్రామాలలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని, స్వామివారి అన్న ప్రసాదమును స్వీకరించారు. వచ్చిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

# 'అగస్త్య'లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు








కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక శాంతినగర్‌లోని శ్రీ అగస్త్య పాఠశాల వశిష్ట క్యాంపస్‌లో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి శ్రీ అగస్త్య ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ డి.శ్రీపల్లవి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. సర్ సి.వి.రామన్ 1928లో కనుగొన్న రామన్ ఎఫెక్ట్‌ను పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన భారతదేశంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణకు గాను 1930లో సర్ సి.వి.రామన్ నోబెల్ బహుమతి కూడా అందుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ అగస్త్య పాఠశాల వశిష్ట క్యాంపస్ ప్రిన్సిపాల్ లక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ స్వాతి, బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వేట్లపాలెం పేలుడు మృతుల కుటుంబాలకు కోటి పరిహారం ప్రభుత్వం చెల్లించాలి

**– సిఐటియు**

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** వేట్లపాలెం గ్రామం నందు బాణాసంచా తయారీ సందర్భంగా సంభవించిన అగ్ని ప్రమాదంలో 20 మంది కార్మికులు మృతి చెందడంపై, 15 మంది కార్మికుల పరిస్థితి విషమంగా ఉండటంపై సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వ శేషుబాబ్జి, చెక్కల రాజ్ కుమార్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. పరిస్థితి విషమంగా ఉన్న 15 మంది క్షతగాత్రులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని కోరారు. ఈ ఘటనలో అత్యధికంగా మహిళలు, పిల్లలు కూడా ఉండటం అత్యంత ఆందోళనకరమైన విషయం అన్నారు. బాణాసంచా తయారీలో మరియు పరిశ్రమల్లో సేఫ్టీ పాటించకపోవడం, రాష్ట్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నీరుగారుస్తూ లేబర్ కోడ్ల పేరుతో అధికారుల తనిఖీలు లేకుండా చట్టాల్లో మార్పులు చేయడంవల్లే యాజమాన్యాలు నిర్లక్షంగా వ్యవహరిస్తూ నిత్యం ప్రమాదాలు జరిగేందుకు కారణమవుతున్నాయని విమర్శించారు. ఈ అగ్నిప్రమాదానికి కారణమైన యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటన జరిగిన తర్వాత స్పందించడం కంటే, ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు పాటించెలా చేయడమే కీలకమన్నారు. హుటాహుటిన కాకినాడ జిల్లా యంత్రాంగం స్పందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మృతి చెందిన ప్రతీ కార్మికుడి కుటుంబానికి కోటి పరిహారం చెల్లించాలని, గాయపడిన కార్మికులకు 50 లక్షల పరిహారం రాష్ట్ర ప్రభుత్వాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా జాతీయ సైన్స్ డే



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో జాతీయ సైన్స్‌డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చామని ఎంఈఓలు పి.ప్రసాద్ రావు, సత్యనారాయణలు అన్నారు. మెర్లపాలెం, ర్యాలీ జి.ప ఉన్నత పాఠశాలల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, విద్యార్థులకు విజ్ఞానం యొక్క ప్రాముఖ్యతను వివరి ంచారు. ముఖ్యంగా ట్రైన్ ఆవిష్కరణ ఎలా జరిగింది, ఆవిరి యంత్రా ల నుండి ఆధునిక రైళ్ల వరకు జరిగిన అభివృద్ధిని సులభమైన ఉదాహరణలతో తెలియజేశారు. విజ్ఞానం మన జీవితంలో ఎంత ముఖ్యమో, కొత్త ఆవిష్కరణలు ఎలా సమాజాన్ని మారుస్తాయో వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి. విద్యార్థుల సృజనాత్మకత మరియు ప్రతిభ అందరినీ ఆకట్టుకుంది. పాల్గొన్న విద్యార్థులకు 6000 రూపా యలు విలువగల సైన్స్ ఎన్సైక్లోపీడియా పుస్తకాలను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సూరిబాబు, సత్యనారాయణ, ఉపాధ్యాయులు జి.నాగమణి, ఎం.నిరంజన్ కుమార్, ఎవలిన్ కుమార్, శ్రీనివాస రావు, నర్సింహా మూర్తి, నాగలక్ష్మి, నాగబాబు, కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి అర్చరీ ఛాంపియన్ పిఠాపురం



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** జిల్లాస్థాయి ఆర్చరీ పోటీలలో ఓవరాల్ ఛాంపియన్‌గా పిఠాపురం నిలిచింది. శనివారం స్థానిక పిఠాపురం లిటిల్ సోల్జర్స్ హై స్కూల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆర్చరీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లా పోటీలకు జిల్లా నలుమూలల నుండి 150 మంది ఆర్చర్స్ (బాలబాలికలు) పాల్గొన్నారు. ఇందులో 52 మంది బాల బాలికలు రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారందరూ మార్చి 11వ తేదీన కృష్ణాజిల్లా నూజివీడులో జరిగే రాష్ట్రస్థాయి ఆర్చరీ బాల బాలికల పోటీలలో మన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి పాల్గొంటారని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ కార్యదర్శి పి.లక్ష్మణరావు తెలిపారు. ఈ పోటీలను లిటిల్ సోల్జర్స్ హై స్కూల్ కరస్పాండెంట్ గాయత్రి, ప్రిన్సిపల్ మహేంద్ర నాథ్ ప్రారంభించారు. అనంతరం బహుమతి ప్రధానం చేశారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా జి శివప్రసాద్. పి కృష్ణ, జె.ప్రసాదరావు, పవన్, పి.సురేష్ కుమార్ వ్యవహరించారు.